నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

సోమవారం 20 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 20, 2023

JANAGAON

పేజీలు : 8
PAGES



స్టేషన్‌ఘన్‌పూర్‌లోని దేవాదుల రిజర్వాయర్‌లో గోదావరి జలాలు

# నాడు కరువు.. నేడు ఆదెరువు

## స్వరాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం

- వేలాది ఎకరాల బీడు భూములు సస్యశ్యామలం
- సీఎం కేసీఆర్ చేయూతతో పండుగలా వ్యవసాయం
- దేవాదుల జలాలతో పచ్చగా మారిన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం
- పెరిగిన ఉపాధి అవకాశాలతో నిలిచిన వలసలు

7

ఒకప్పుడు తీవ్ర దుర్భిక్ష ప్రాంతం.. సాగు, తాగునీరందక రైతులు, కూలీల అరిగోస.. ఉపాధి లేక బీవండి, సూరత్, హైదరాబాద్ వంటి నగరాలకు వలసవెళ్లిన అన్నదాతలు, కూలీలు.. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కృషితో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం జరిగి బీడూ భూములు సస్యశ్యామలమయ్యాయి. సమైక్య పాలనలో కరువును ఎదుర్కొన్న స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో నేడు 6 దేవాదుల రిజర్వాయర్ల నిర్మాణం జరిగి వేలాది ఎకరాలకు సాగునీరందుతున్నది. వేసవిలోనూ గోదావరి జలాలతో చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. ఆకేరు వాగుపై చెక్‌డ్యాములతో పరిసర ప్రాంతాల్లో వరిసాగు పెరిగింది. జిల్లాల పునర్విభజనలో స్టేషన్‌ఘన్‌పూర్ రెవెన్యూ డివిజన్ కేంద్రమైంది. ఇప్పటికే 100 పడకల ఆసుపత్రి, కోర్టు మంజూరయ్యాయి. మరోవైపు స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి, చాగల్లు గ్రామాలను కలిపి మున్సిపాలిటీగా మార్చేందుకు ప్రణాళిక సిద్ధమైంది. ఎన్నికల అనంతరం ఇవి కార్యరూపం దాల్చనున్నాయి. -స్టేషన్‌ఘన్‌పూర్, నవంబర్ 19



మల్లన్నగండి రిజర్వాయర్



మల్లన్నగండి రిజర్వాయర్ కింద సాగవుతున్న వరి పొలాలు



ప్రజాఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కడియం శ్రీహరి

# నేడు స్టేషన్‌ఘన్‌పూర్‌కు ప్రగతి ప్రదాత..

- ప్రజా ఆశీర్వాద సభకు రానున్న బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్
- శివారెడ్డిపల్లి శివారులో భారీ బహిరంగ సభ
- నియోజకవర్గం నలుమూల నుంచి లక్ష మంది తరలివచ్చే అవకాశం
- ఏర్పాట్లు పరిశీలించిన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

8



గులాబీ దళపతి, సీఎం కేసీఆర్ నేడు స్టేషన్‌ఘన్‌పూర్‌కు రానున్నారు. హైదరాబాద్-వరంగల్ హైవేపై మీదికొండ క్రాస్‌రోడ్డులోని శివారెడ్డిపల్లి శివారులో సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు జరిగే ప్రజాఆశీర్వాద సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. కేసీఆర్ హైదరాబాద్ నుంచి నేరుగా హెలీకాప్టర్‌లో సభాస్థలికి రానున్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి లక్ష మందికిపైగా ప్రజలు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో బహిరంగ సభాస్థలిని ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, నాయకులు పరిశీలించారు. సీఎం రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. -జనగామ, నవంబర్ 19 (నమస్తేతెలంగాణ)

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



తొర్రూరులోని యతిరాజారావు పార్క్ ఆవరణలో మార్నింగ్ వాకర్స్‌తో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి
- పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి
- వేకువజామునే తొర్రూరులో మార్నింగ్ వాకర్స్‌తో చిట్‌చాట్
- టీ తయారు చేసి విక్రయిస్తూ సందడి.. బైక్‌పై తిరుగుతూ ఎన్నికల ప్రచారం

8

# మీ ఇంటి పెద్ద కొడుకునైత..

- జనగామలోనే ఉండి సమస్యలను పరిష్కరిస్తా
- సీఎం కేసీఆర్‌తో మాట్లాడి నిధులు తెస్తా
- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయిస్తా
- బతుకమ్మకుంట, రంగప్పచెరువును ఆహ్లాద కేంద్రాలుగా మారుస్తా
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

6



జనగామ పట్టణంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే రాజయ్య